www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -302 శుక్రవారం 17 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి


8978701613,7013016545

## నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి...



సైఫ్ శరీరంపై మొత్తం ఆరు కత్తిపోట్లు

- ప్రకటించిన లీలావతి హస్పిటల్ వైద్యులు
- మెడ, వెన్నెముకపై లోతైన గాయాలు అయినట్లు వెల్లడి
- సైఫ్ అలీ ఖాన్ ఇంటి సిబ్బందిని ప్రశ్నిస్తున్న పోలీసులు
- సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగుడి ముఖం గుర్తింపు!
- లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నటుడు



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

12మంది మావోలు హతమైనట్లు ప్రకటన



2లో.

## ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటాం

కృష్ణా జలాల విషయంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం

విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం వాదనలు వింటామన్న బ్రిజేష్ ట్రైబ్యునల్

811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని వెల్లడి




2లో.

# పెట్టుబడులే లక్ష్యం

- ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్
- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన
- ఈసారి రూ.50 నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులే లక్షంగా ముందుకు
- సింగపూర్‌కు బయలుదేరి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి బృందం



న్యూఢిల్లీ,జనవరి16(ప్రజావినికిడి:

ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

మిగతాది 2లో...

## ఫిరాయింపు ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేయండి

ఏడుగురు శాసనసభ్యులపై రిట్ పిటిషన్, మరో ముగ్గురిపైసుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పి దాఖలు చేసిన బిఆర్ఎస్



హైదరాబాద్‌జనవరి16(ప్రజావినికిడి:

పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేసింది. గురువారం ఢిల్లీ లోని న్యాయవాద బృందంతో ఈ అంశంపై చర్చించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రా వు పార్టీ తరపున పిటిషన్లు దాఖలు దాఖలు చేశారు. ఏడుగురు ఎంఎల్ఎల అనర్హతపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గాంధీపై రిట్ పిటిషన్ వేసిన బిఆర్ఎస్మిగతాది 2లో...

# ముగిసిన కెటిఆర్ ఇడి విచారణ

7గంటలపాటు విచారించిన అధికారులు

నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి



హైదరాబాద్, జనవరి16(ప్రజావినికిడి: ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉదయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జనవరి16(ప్రజావినికిడి:

పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో మిగతాది 4లో...

చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల & వాలిబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో

5వ రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ - 2025

Open to all volleyball tournament

మజీద్ మామిడిపల్లి యూత్ వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలిబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలిబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

తేది: 18 మరియు 19 జనవరి 2025

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటి బహుమతి 50,000/- | మొదటి బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానిక ఆడాలి అధార్‌కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలిబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చెయగలరు.





ఆర్గనైజర్స్

ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155

షఫీ 9948631724, వినయ్ 6303992124

రవి 9542208552

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# పెట్టుబడులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

భారీ పెట్టుబడులే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన కొనసాగనుంది. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి దానికి రెట్టింపుగా రూ.50 నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లింది. అందులో భాగంగా నేడు (గురువారం రాత్రి) సిఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఈ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ నుంచి గురువారం రాత్రి 10 గంటలకు బయల్దేరిన ముఖ్యమంత్రి ముందుగా శుక్రవారం సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో సింగపూర్‌లో మూడు రోజులు సిఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తారు.రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో ఆయన సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు.

సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్‌కు చేరుకుంటుంది. 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడులే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు.


రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయని అధికారులు కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పెట్టుబడులను భారీగా ఆకర్శించే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి తమ బృందాన్ని సమాయత్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గతేడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సిఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయలుదేరింది. దీంతోపాటు పర్యటన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బృందం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే ముఖ్యమంత్రి బృందం విదేశీ పర్యటన నేపథ్యంలో సింగపూర్‌లో 3 రోజులు, దావోస్‌లో 3 రోజులు పర్యటించనుంది.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

**డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా**

**2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్**

**2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన**




హైదరాబాద్ జనవరి16ప్రజావినికిడి:

ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

.........................................................

# విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం వాదనలు వింటాం

## కృష్ణా జలాల విషయంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం

హైదరాబాద్ జనవరి16ప్రజావినికిడి:

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయించింది. ఏపీ పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై తొలుత వాదనలు వింటామని తెలిపింది. 811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాత 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

# నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి..

ముంబై,జనవరి16ప్రజావినికిడి:

ముంబైలోని తన ఇంట్లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు ఓ దుండగడు. గురువారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో అతనిపై అటాక్ జరిగింది. దొంగతనం కోసం వచ్చిన వ్యక్తి.. హీరో సైఫ్ అలీఖాన్‌పై వాగ్వాదానికి దిగాడని, ఆ తర్వాత కత్తితో అటాక్ చేసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నట్లు వెల్లడించారు. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారం క్రితం అతను స్విట్జర్లాండ్ నుంచి తిరిగి వచ్చాడు. భార్య కరీనా కపూర్, ఇద్దరు పిల్లలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేందుకు యూరోప్ వెళ్లాడు. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు డాక్టర్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు డాక్టర్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు డాక్టర్లు వెల్లడించారు. న్యూరోసర్జన్ నితిన్ దంగే, కాస్మిటిక్ సర్జన్ లీనా జైయిన్, అనస్థటిస్ట్ నిషా గాంధీ.. ప్రస్తుతం సైఫ్‌కు చికిత్స అందించినట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్ నీరజ్ ఉత్తమని తెలిపారు. సైఫ్ ఇంట్లో పనిచేసే పనిమనిషి చేయికి కూడా కత్తి గాయాలు అయ్యాయి. పోలీసులు ఆమె స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. రెండున్నర గంటల పాటు సైఫ్‌కు సర్జరీ చేశారు. ప్రస్తుతం అతను ఆపరేషన్ థియేటర్ రూంలోని రికవరీ రూమ్‌లో ఉన్నాడు.

# ఫిరాయింపు ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు వేయండి

(మొదటి పేజీ తరువాయి)

దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుఫున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు.వీరిని అనర్హులుగా ప్రకటించాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి వివేకానంద హైకోర్టును ఆశ్రయించగా, ఈ అంశంపై చర్య తీసుకోవాల్సిందిగా స్పీకర్‌ను ఆదేశించింది. హైకోర్ట్ సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ సెక్రెటరీ హైకోర్టు ప్రత్యేక బెంచ్‌ని ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఎలపై ఎప్పుడైనా చర్య తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుందని, అయితే దీనికి టైమ్ బౌండ్ ఏమీ లేదని ప్రత్యేక బెంచ్ తన తీర్పు లో స్పష్టం చేసింది. అయినప్పటికీ స్పీకర్ ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ తాజాగా సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను ఆరు నెలలు గడిచినా స్పీకర్ చర్య తీసుకోలేదని, కనీసం వారికి నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

చర్ల జనవరి16ప్రజావినికిడి: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో 10 నుంచి 12 మంది నక్సలైట్లు హతమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరువైపుల నుంచి అడపాదడపా కాల్పులు జరుగుతున్నా యి. అయితే నక్సలైట్ హతమైనట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. దక్షిణ బస్తర్‌లోని పూజారి కంకేర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. అందిన సమాచారం ప్రకారం%ౌ% బీజాపూర్ డీఆర్‌జీ సుక్మా, డీఆర్‌జీ దంతేవాడ, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ వివిధ బెటాలియన్లు సుమారు 1200 నుంచి 1500 మంది సైనికులు నక్సలైట్లను చుట్టుముట్టారు. అడవిలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారు.వీరిలో కొందరు పెద్ద నక్సల్ నాయకులు కూడా ఉన్నారు. బీజాపూర్‌లోని ఐఈడీ పేలుడులో ఇద్ద రు జవాన్లు గాయపడ్డారు. సైనికులు ఐఈడీ దాడి చేశారు. నక్సలైట్లు ఇప్పటికే ఆ ప్రాంతంలో ఐఈడీని అమర్చారు. ఇంతలో సైనికుల పాదాల ఒత్తిడి ఐఈడీపై పడి భారీ పేలుడు సంభవించింది. సైనికులిద్దరికీ కాలికి గాయాలయ్యాయి. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కూ డా నిర్వహిస్తున్నారు. జనవరి 12న ఐదుగురు నక్సలైట్ల హతమయ్యా రు. అంతకుముందు జనవరి 12న బీజాపూర్‌లోని మద్దేడ్ ప్రాంతం లో ఇద్దరు మహిళా నక్సలైట్లు సహా ఐదు మంది నక్సలైట్లను బలగాలు హతమార్చాయి. ఘటనా స్థలం నుంచి ఐదుగురి మృతదేహాలతోపాటు ఎస్ఎల్ఆర్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ ధృవీకరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, 12 బోర్ గన్, 2 సింగిల్ షాట్ గన్‌లు, ఒక బీజీఎల్ లాంచర్, 1 కంట్రీ గన్‌తోపాటు పేలుడు పదార్థాలు, నక్సల్ సాహిత్యం, నక్సల్స్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

# నార్సింగి జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

**మధ్యప్రదేశ్‌లో ముగ్గురు నిందితుల అరెస్టు పక్కా ప్రణాళికతో దాడి చేసి, హత్య చేసిన వైనం**

హైదరాబాద్ జనవరి16ప్రజావినికిడి:: నగర శివారులోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ జంట హత్యల కేసును పోలీసులు ఛేదించారు. ఈ జంట హత్యల కేసులో రాహుల్, రాజ్‌కుమార్, సుఖేంద్ర అనే ముగ్గురు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇద్దరిని చంపి నిందితులు మధ్యప్రదేశ్ పారిపోయారు. బిందు గత కొంత కాలంగా వ్యభిచారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అంకిత్ స్నేహితుడు రాహుల్ బిందును అసభ్యకరంగా తీసిన వీడియోతో వీరి మధ్య వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. అంకిత్, బిందుపై కోపంతో వారిని చంపాలని రాహుల్ నిర్ణయించు కున్నట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీసులు వెల్లడించారు. దీంతో రాజ్‌కుమార్, సుఖేంద్ర సాయంతో అంకిత్, బిందును రాహుల్ హతమార్చినట్లు వెల్లడించారు. వీరిద్దరిని చంపిన అనంతరం నిందితులు మధ్యప్రదేశ్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా మధ్యప్రదేశ్‌లో ముగ్గురిని పట్టుకున్నారు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. హత్యకు గురైన బిందు



ఈ నెల 3న అదృశ్యమైనట్లు వనస్థలిపురంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.కాగా ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతి చెందిన అంకి త్, బిందుపై ఈ నెల 8న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. నార్సింగి పరిధిలోని పుప్పాలగూడలో వీరు మంగళవారం దారు ణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. కాగా వీరిని సంక్రాంతి పండుగ రోజే నిందితులు పక్కా ప్రణాళికతో దాడి చేసి హతమార్చడంతో ఈ ఘటన సంచలనం సృష్టించింది. పోలీసులు మృతదేహాలను పరిశీలించి ఇద్దరూ దారుణహత్యకు గురైనట్టు గుర్తించారు. కత్తులతో పొడిచి అనం తరం బండ రాళ్లతో తలపై బాది హత్య చేసినట్టు ఆనవాళు న్నాయి. ఘటనా స్థలికి దూరంగా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పోస్టుమా ర్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిలో కొన్ని ఆధారాలు సేకరించామని, వాటి ద్వారా మృతుల వివ రాలు గుర్తించి, అలాగే నిందితులను పట్టుకుంటామని గతంలోనే పోలీసులు వెల్లడించారు.

# దేవాలయాల హుండీ తాళాలు పగలకొట్టి

# నేరాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్..

**అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు..**

**మొదట రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు చేయడం అతని అలవాటు..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
క్రైమ్ నెంబర్: 39/2025, సెక్షన్లు 331(4), 305 r/w 62 భారతీయ నాగరిక్ సురక్ష,షాద్ నగర్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్

**నిందితుని వివరములు:**
కొని రెడ్డి వంశీ S/oలేట్ సత్తయ్య, వయస్సు: 23 సం,లు, వృత్తి: డ్రైవరు,కులం: యెరుకల, R/o. రంగాపూర్ గ్రామం, నందిగామ మండలము, రంగా రెడ్డి జిల్లా.

**నిందితుని వద్ద నుండి స్వాదీనపర్చుకున్న వస్తువులు:**
షైన్ బైక్ నెం. TS-07-HF-7708

**కేసు యొక్క ముఖ్య విషయాలు :**
ఫిర్యాది దారు విటల్ రావు,కోట మైసమ్మ గుడి పూజారి ఇదే నెల 14వ తేదీ నాడు సాయంత్రం 6 గంటల సమయం లో కోటమైసమ్మ గుడి యొక్క తాళము వేసి ఇంటికి వెళ్లిపోయినాడు మరల 15వ తేదీ నాడు గుడి లో పూజ చేయడానికి తలపులు తీసి చూడగా గుడి ఆవరణ లో ఉన్న హుండి మరియు గర్భ గుడి లో ఉన్న హుండీ తాళాలు డామేజ్ అయి ఉన్నాయని ఫిర్యాది దారుడు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంలో పట్టణ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తు లో బాగంగా ఇదే నెల 15వ తేదీ నాడు ఇట్టి కేసును సిసిఎస్ శంషాబాద్ అదేవిధంగా షాద్ నగర్ పోలీసులు సాంకేతిక సాక్షాధారం ఆధారంగా కేసును ఛేదించి నిందితుడు అయిన కొనిరెడ్డి వంశీ ను అరెస్టు చేసి విచారించగా నిందితుడు పైన చేసిన నేరమును ఒప్పుకున్నాడు. నిందితుడు ఇంతకు ముందు చాలా చోట్ల దొంగతనముల కేసులలో అలాగే పిడి యాక్ట్ లో జైల్ కి కూడా వెళ్ళి వచ్చినాడు.




**నిందితునిపై నమోదైన కేసుల వివరాలు**
నిందితుడు కొని రెడ్డి వంశీ పై ఇప్పటివరకి 24 కేసులు వివిద పోలీసు స్టేషన్ లో నమోదు అయినవని పోలీసులు తెలిపారు. నందిగామ,కొత్తూర్, కడ్తాల్,తలకొండపల్లి, శంషాబాద్, మహేశ్వరం,షాబాద్, కల్వకుర్తి, వెల్దండ, మూసాపేట్,జడ్చెర్ల పోలీసుస్టేషన్ లలో కేసులు నమోదు అయ్యాయి.అందులో దేవాలయాలలో దొంగతనం,బైక్ దొంగతనాలు,చైన్ స్నాచింగ్,హౌస్ బ్రేకింగ్,దోపిడీ వంటి నేరాలు చేశాడు.

**నేరం చేసే విధానం:**
ఇట్టి నేరానికి పాల్పడిన నేరస్థుడు ముందుగా తాళం వేసిన ఇల్లు మరియు దేవాలయాలను రేక్కీ చేసి రాత్రి సమయంలో తాళం వేసిన ఇళ్లను లేదా దేవాలయాలను తాళం పగలగొట్టి చోరీలకు పాల్పడతాడు.

**కేసును చేదించిన పోలీసుల వివరాలు:**
కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్ ఐపీఎస్,జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల అనుసారం సైబరాబాద్ క్రైమ్ డిసిపి నర్సింహా ఐపీఎస్,రాజేశ్ డీసీపీ శంషాబాద్ జోన్,రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ, క్రైమ్ ఏసీపీ శశాంక్ రెడ్డి,సీసీఎస్ శంషాబాద్ ఇన్స్పెక్టర్ పవన్,సబ్-ఇన్స్పెక్టర్ అవినాష్ వారి స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీపీ ఎన్.సిహెచ్ రంగా స్వామి పర్యవేక్షణలో,షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్,క్రైం డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ శరత్ కుమార్ మరియు క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్,జాకీర్,రాజు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్ర పోషించినారు. వారికి తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది.

## ఘనంగా మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
బీఆర్ఎస్ పార్టీ అంబర్పేట్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రంగు ఉదయ్ కిరణ్ గౌడ్, నల్లికంత్,అనిల్ వేముల,చేగురి దినేష్, అజ్జు,శివ,సద్దాం హుస్సేన్,ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాలో సందల్ కార్యక్రమం..

**సందల్ కార్యక్రమ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి..**

**ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ..**



ప్రజావినికిడి,(కొత్తూరు):
కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామ పరిధిలో గల జహంగీర్ పీర్ దర్గాలో మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు సందల్ (గంధం) కార్యక్రమం నిర్వహించారు. దర్గాలో నిర్వహించిన సందల్ (గంధం) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,కొత్తూరు శ్యాంసుందర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందల్ (గంధం) కార్యక్రమంలో పాల్గొన్న వారు నియోజకవర్గ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇష్టంతో ఆడండి

## కొంచెం కష్టపడండి విజయం మీదే

**ముగిసిన తొమ్మిది రేకుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్-2**

**క్రీడాకారులకి బహుమతులు అందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..**

**విన్నర్ టీం : ఏమిగోస్ రన్నర్ టీం:లగన్**




ప్రజావినికిడి,(కేశంపేట):
ఇష్టంతో ఆడండి కొంచెం కష్టపడండి క్రీడల్లో విజయం మీదే అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో తొమ్మిది రేకుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ -2 ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిది గా హాజరై ఫైనల్ మ్యాచ్ తిలకించి,క్రీడాకారులకి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ,క్రీడల వల్ల క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతో పాటు,శారీరిక శ్రమపెరిగి ఆరోగ్యంగా ఉంటారని,క్రికెట్ ఒక అత్యుత్తమమైన క్రీడ అని,క్రికెట్లో పాల్గొన్న క్రీడాకారులందరూ తమ అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచారు అని క్రికెట్ ఆటలో ఇంకా బాగా కష్టపడి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిలకు వరకు ఎదగాలని,యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, సక్రమమైన మార్గంలో నడిచి సమాజ అభ్యున్నతిలో పాలు పంచుకోవాలన్నారు.

## మున్నూరు కాపు ఆధ్వర్యంలో

## కోరమోని హరి భూషణ్ పటేల్ కు ఘన సన్మానం..







ప్రజావినికిడి,(షాద్ నగర్):
బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షునికి సన్మానము మున్నూరు కాపు సంఘము షాద్ నగర్ తాలూకా ఆధ్వర్యంలో బిజెపి పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ సైనికుడు కోరమోని హరి భూషణ్ పటేల్ కు షాద్ నగర్ తాలూకా మున్నూరు కాపు సంఘం తరపున తేదీ 16 జనవరి 2025 గురువారము సాయంత్రము నాగులపల్లి రోడ్డు లోని సంఘము కార్యాలయంలో ఘనముగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాలూకా సంఘం అధ్యక్షులు మేడిగ పెంటయ్య అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి గండు నారాయణ,ఇస్నాతి శ్రీనివాస్,మల్చలం మురళి,పడకంటీ శ్రీశైలం,గంధం ఆనంద్, మల్చలం రమేష్(రాము), మేడిగా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్,సుప్ప దర్శన్,మేడిగ దామోదర్ ఆవుల శ్రీశైలం ఆవుల రాజు,చెవుల భాస్కర్,పల్లె విజయ్ ఇతరులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేసినారు.

# మీర్కన్ పేట ప్రీమియర్ లీగ్ 5 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

## కార్యక్రమానికి విచ్చేసిన ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణరాజు

**క్రీడలను ప్రోత్సహించాలన్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్**






ప్రజావినికిడి,(కందుకూరు):
మీర్కన్ పేట గ్రామంలో ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించారు చివరి రోజు ఫైనల్ కావడంతో ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణరాజ్ పాల్గొని బహుమతులు అందజేశారు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆటలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని మనసుకు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడలను ఆడాలని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నాలుగు సంవత్సరాల నుండి ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా గ్రామ యువకులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని గ్రామ పెద్దల సహకారంతో మొదటి బహుమతి రెండవ బహుమతి స్పాన్సర్ చేసిన గ్రామ పెద్దలకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలూరి శ్రీకాంత్,నాగేందర్ శర్మ,నిరంజన్,చిర్ర నరేందర్,ఏ.రాజు,ఢిల్లీ కృష్ణ,కాకి సాయి, కాకి నవీన్,బండ పాండు,ప్రవీణ్, పూసల వెంకటేష్, సిద్ధు. కంచల నరసింహ,మధు, శివ,డి శ్రీను,టీం సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

**-రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు -100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు**

ఖమ్మం జనవరి16ప్రజావినికిడి:మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని



సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశు భ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మనకు స్వాతంత్రం రాలేదు.. అధికార బదిలీయే జరిగింది..

## పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
స్వాతంత్రం వచ్చిందని మనము సంబరపడిపోతున్నామే తప్ప,వాస్తవానికి మనకు స్వాతంత్రం రాలేదు.77 సంవత్సరాల కిందట పరాయి దేశస్తులు మనలను పరిపాలించారు. ఇప్పుడు మనవారు మనలను,పరాయి వారిగా చేసి పరిపాలిస్తున్నారు. అంతే తప్ప మనకు ఒరిగిందంటూ ఏమీ లేదు.మనకు స్వాతంత్ర్యమే వస్తే విద్యా,వైద్య రంగాలను మన సంపదగా మనం ప్రకటించుకునే వాళ్ళం. ఈ రెండు రంగాలను వ్యాపారానికి దూరంగా పెట్టేవాళ్ళం. పేదరిక నిర్మూలన జరిగేది.

నిరుద్యోగ యువతీ, యువకులు ఉండేవారు కాదు.దేశ ప్రజలందరూ సుఖంగా, సంతోషంగా జీవించగలిగే వారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రాలు, హక్కులు,బాధ్యతలు, అర్హతలతో జీవించేవారు.కులాల కుంపట్లు ఉండేవి కావు. నిరుపేద,పేద, మధ్యతరగతి, ధనికులు, అతిధనికులు అనే భేదాభిప్రాయాలు ఉండేవి కావు.కానీ అది జరిగిందా! అంటే జరగలేదనే చెప్పాలి. 77 సంవత్సరాల కిందట బ్రిటిష్ వారు, వారి భద్రత కోసం ఏ సంస్థలను,ఏ చట్టాలనైతే తయారు చేసుకున్నారో,ఆ చట్టాలనే,ఆ సంస్థలనే మన మీద మనమే ప్రయోగించుకుంటూ, మన మధ్య అంతరాన్ని మనమే పెంచుకుంటున్నాము. ఇంకా చెప్పాలంటే మన స్వాతంత్రానికి ముందు కూడాను రిజర్వేషన్లు ఉన్నాయి, కులాల పరంగా మతాల పరంగా విడగొట్టడమూ ఉన్నది. ప్రాంతాలవారీగా, భాషలవారీగా,ఆచార వ్యవహారాల వారిగా, సాంప్రదాయాల వారీగా విడగొట్టడమూ ఉన్నది.
అప్పుడు బ్రిటిష్ వారు మన శ్రమను, సంపదను దోపిడీ చేసేందుకు,మనమీద ఆధిపత్యాన్ని, అధికారాన్ని చెలాయించేందుకు, మనలో దాగివున్న ఆత్మీయతలను నాశనం చేశారు.ఎన్ని విధాలుగా నాశనం చేయాలో,అన్ని విధాలుగా నాశనం చేయడం జరిగింది. 17వ శతకంలో మన దేశం ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన దేశము.ప్రపంచ దేశాలలో మన దేశ జిడిపి 37 శాతం.
ముఖ్యంగా మనము సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా నష్టం పోయేందుకు ఎన్ని ఎత్తులు వేయాలో, ఎన్ని వ్యూహాలు, కుట్రలు చేయాలో అన్నియూ ఆంగ్లేయులు చేశారు. ఎన్నైతే దారులు ఉన్నాయో అన్ని దారులను వెతికి, మనపై సామ దాన, భేద, దండోపాయాలను ప్రయోగించి,మనలను నాశనం చేశారు.మన మధ్య విభేదాలను సృష్టించి,పగ- ప్రతీకారాలు, వైశమ్యాలు, అలజడులు,అశాంతి లాంటి పరిస్థితులను మన మధ్య,అప్పటి ఆంగ్లేయులు సృష్టించారు.ఆ పరిస్థితులనే ఇప్పుడు మనలను పరిపాలిస్తున్న మన పాలకులు మన మధ్య సృష్టిస్తున్నారు అదేవిధంగా సృష్టించారు. కూడాను.ప్రస్తుతము మనకు మిగిలింది అప్పులు,తిప్పలు, వంచనలు తప్ప ఏమీ మిగలలేదు. మన క్షేమం, సంక్షేమం,శ్రేయస్సు అంటూ మనలను ప్రలోభాలకు, భ్రమలకు,మాయకు గురి చేయనీకే,ఉచిత పథకాలని, రిజర్వేషన్లని,ఎస్సీలు, ఎస్టీలు,బీసీలు,ఓసీలు అని అంటూ,మన మధ్య మనకే చిచ్చు పెడుతున్నారే తప్ప,ఈ రాష్ట్రము మనది,ఈ దేశము మనది అనే విధమైన పరిస్థితులను మన పాలకులు మనకు




ఇవ్వలేకపోవడం నిజంగా సిగ్గుచేటుగానే చెప్పుకోవాలి.మన దేశంలో స్వార్థాలు,మోసాలు, స్కాములు,కల్తీలు, ఆత్మహత్యలు, బలత్కారాలు, బెదిరింపులు, దోపిడీలు,హత్యలు, వివక్షలు,విద్వేషాలు, వైశమ్యాలు,విమర్శలు లాంటివి పెరగటమే కాక మానవత్వం, మానవ విలువలు, మానవ సంబంధాలకు విలువే లేకుండా పోయింది. ఆత్మీయతలకు స్థానమే లేదు. మనమందరము ఒక కుటుంబమే అనే దానికి తావు లేకుండా పోయింది.మానవ ధర్మంతో జీవించవలసిన మనము, మృగ ధర్మంతో జీవించేలా, మన పాలకులు మన జీవితాలను నాశనం చేస్తున్నారు.అందుకే మనకు అధికార బదలాయింపు జరిగిందే తప్ప,మనకు స్వాతంత్రం రాలేదు. మనకు స్వాతంత్రమే వస్తే,మన రాష్ట్రము మన దేశము అని మనము గౌరవంగా జీవించేవారిమి.నైతిక విలువలతో కూడినవిద్యను, అత్యుత్తమ ప్రమాణాలతో వైద్యాన్ని ఉచితం చేసుకునేవారిమి. పేదరిక నిర్మూలన కోసం పాటుపడే వారిమి.ఉపాధి అవకాశాలు,వనరులు లేదా ఉద్యోగ భద్రతను కల్పించుకునే వారిమి. మనమందరము ఒకే కుటుంబంగా జీవించేందుకు కావలసిన పరిస్థితులను ఏర్పాటు చేసుకునేవారిమి. ముఖ్యంగా కలిసిమెలిసి,సఖ్యతతో జీవించేందుకు కావలసిన పరిస్థితులను సృష్టించుకునే వారిమి అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మీడియా ముఖంగా ప్రజల తరఫున ప్రస్తుత ప్రభుత్వాలకు హెచ్చరిక సూచన చేస్తున్నాడు.

# చరిత్ర కలిగిన ఊరు మొగిలిగిద్ద..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### మొగిలిగిద్దను సందర్శించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి..

### ఈ నెల 31న నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిరాక..

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి గ్రామములో సమావేశం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజక వర్గంలోని ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ఉన్నత పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ నెల 31న నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నందున పూర్వ విద్యార్థులు, ప్రొఫెసర్ హర గోపాల్, స్థానిక శాసనసభ్యులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామవాసి ప్రొఫెసర్ హర గోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించగా ముఖ్యమంత్రి అంగీకరించడం జరిగిందన్నారు.ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అభివృద్ధికి పునాది అని పాఠశాలలో కావలసిన వసతులు, నూతన భవన నిర్మాణానికి రెండు రోజుల్లో అధికారుల బృందం స్థానిక ఆర్డిఓ ఆధ్వర్యంలో అన్ని వివరాలు సేకరించి కావలసిన పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలో సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర వసతులు ఏర్పాటుకు స్టేజ్ కన్సల్టెన్సీలను పిలిచి ప్రణాళిక సిద్ధం చేయడంతోపాటు,ఈ పాఠశాలలో ప్రధానోపధ్యాయులు లేరని ఇన్చార్జ్ ప్రధానోపధ్యాయుడు ప్రస్తుతం పని చేస్తున్నారని తెలిపినందున వెంటనే మంచి చురుకైన పని తనం ఉన్న ప్రదానోపధ్యాయుడిని నియమించవలసిందిగా అక్కడే ఉన్న డిఈవో ను ఆయన ఆదేశించారు. జూనియర్ కళాశాలలో అటెండర్ లేరని తెలిపినందున వెంటనే రెండు రోజుల్లో కాలేజీకి అటెండరును నియమించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో కావాల్సిన రోడ్లు డ్రైనేజీ పనులను ఆర్డిఓ సరిత ఆధ్వర్యంలో సంబంధిత పిఆర్ డిపార్ట్మెంట్ అధికారులు పనులు చేపట్టుటకు ముందస్తు అనుమతులు తీసుకుంటారని అన్నారు. ఆరోగ్యపరంగా గ్రామానికి సబ్ సెంటర్ ఏర్పాటు,నీటి వసతి ఏర్పాటు గురించి పూర్వ విద్యార్థులు అడిగిన విధంగా పాలమూరు రంగారెడ్డి ద్వారా నీటి సరఫరా గురించి ప్రయత్నం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా గ్రామానికి పాఠశాలకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమెల్యే వీరపల్లి శంకర్ మాట్లాడుతూ, మొగిలిగిద్ద చరిత్రగలిగిన ఊరని, ఈ పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ఉస్మానియా వీసి మల్లారెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి పెద్దలు చదివిన పాఠశాలకు ఎంతో విశిష్టత ఉందని, శేషజీవితంలో హరగోపాల్ లాంటి వారు సమాజ సేవ ధృవ దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని ఈ పాఠశాల 150 సంవత్సరాల ఉత్సవాలకు తీసుకురావడం గర్వకారణం అని అన్నారు.గతంలో ఈ పాఠశాల సందర్శించినప్పుడు రోడ్డు ముందు కాంపౌండ్ వాళ్ళు, మహిళా ఉపాధ్యాయులను మరుగుదొడ్లు సౌకర్యం అడగానే కట్టించటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలకు రానున్నందున నా వంతు సహకారం ఉంటుందని,ఈ యొక్క పాఠశాలలను అభివృద్ధి చేయడంలో అన్ని వసతులు కల్పిస్తామని,ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల లేదని అందువల్ల కాలేజీ ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రికి విన్నవించి ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ,తాను చదివిన పాఠశాల గ్రామంకు మేలు చేస్తే జీవితకాలం తృప్తి చాలా బాగుంటుందని అన్నారు.స్వాతంత్రం రాకముందే ప్రారంభమైన స్కూల్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్సవాలకు అంగీకరించడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందని,దీంతో ఈ గ్రామానికి పాఠశాల అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు.
అనంతరం ముఖ్యమంత్రి పాల్గొనే సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులరులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సమావేశంలో డిఇఓ సుశిందర్ రావు,డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీవో సరిత,పూర్వ విద్యార్థులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం

(మొదటి పేజి తరువాయి)
ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ం

# షిరిడీలో రోడ్డు ప్రమాదం

## : నలుగురు మోత్కూర్ వాసులు మృతి



ముంబయిజనవరి16ప్రజావినికిడి:
: మహారాష్ట్రలోని షిరిడీ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్-కారు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన పది మందిని ఔరంగాబాద్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతులు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కొండగడపకు చెందిన ఓ కుటుంబం రెండో రోజుల క్రితం షిరిడీకి వెళ్లారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన ప్రేమలత(59), ప్రసన్న లక్ష్మి(45), అంకిత(20), నందన్(6నెలలు) గా గుర్తించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## న్యూయార్క్‌లో జరిగే బోనాల ఉత్సవాలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

హైదరాబాద్జనవరి16ప్రజావినికిడి:: ఈ ఏడాది జూన్‌లో న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) తరపున న్యూయార్క్‌లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్కను నైటా కార్యవర్గం ఆహ్వానించింది. నైటా కొత్త అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగు గురువారం మంత్రిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రిని న్యూయార్క్‌లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించగా ఇందుకు మంత్రి సీతక్క సుముఖత వ్యక్తం చేశారు. అమెరికా ప్రధాన నగరమైన న్యూయార్క్‌లో తెలుగు వారికి ఓ సంఘం ఏర్పాటు చేయటంతో పాటు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించేందుకు నైటా చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. నైటా కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా శక్తికి ఆదర్శంగా నిలిచి, నైటా సేవలను మరింత విస్తృత పరచాలని ఈ సందర్భంగా సూచించారు. వాణితో పాటు కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# పీ4 విధానం గేమ్ ఛేంజర్

## మీడియా సమావేశంలో చంద్రబాబు

అమరావతిజనవరి16ప్రజావినికిడి:
రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండేందుకు ప్రత్యేక విజన్‌ను తీసుకొస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. పీ4 విధానం గేమ్ ఛేంజర్ కానున్నదని పేర్కొన్నారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే తమ లక్ష్యమని అన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ (పీ3) విధానంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలంటే అభివృద్ధి జరగాలి. అభివృద్ధి వల్ల సంపద వస్తుంది. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదాయం పెరిగితే పేదవారిని పైకి తీసుకురావచ్చని వివరించారు. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.

### ఎపికి పోలవరం జీవనాడి

%ఎపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు చంద్రబాబు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని, ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.

హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ పై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని%ొ% సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.

### జీఎస్‌డీపీ ముఖ్యం..

"నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని



చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ %-% 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

### మా లక్ష్యమదే

ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.


### గతేడాది కంటే

"టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

### యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా

న్యూఢిల్లీ,జనవరి16ప్రజావినికిడి:
భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు



యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# కుంభమేళా ఎఫెక్ట్..

### ఆకాశాన్నంటిన విమాన టికెట్ల ధరలు!




జనవరి16ప్రజావినికిడి:
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం నాడు (జనవరి 13న) మహా కుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈసారి 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కలుపుకుని 40 కోట్ల మంది వరకు భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా జరగనుంది. అయితే, ఈ మహా కుంభమేళా కారణంగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీ-ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన టికెట్ రేట్లు 21 శాతం మేర పెరిగాయి. అలాగే భోపాల్, ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన ఛార్జీలు గతేడాది రూ. 2,977గా ఉంటే... ఇప్పుడు ఏకంగా 498 శాతం పెరిగి రూ. 17,796కు చేరింది.అటు బెంగళూరు-ప్రయాగ్‌రాజ్ మధ్య కూడా విమాన టికెట్ రేట్లు భారీగానే పెరిగాయి. ఏకంగా 89 శాతం పెరిగి, రూ. 11,158కి చేరింది. అలాగే ముంబయి, ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన టికెట్ ధరలు 13 శాతం పెరగడంతో రూ. 6,381కు చేరింది. అహ్మదాబాద్, ప్రయాగ్‌రాజ్‌ల మధ్య నడిచే విమానాల్లోనూ ఛార్జీలు 41 శాతం పెరిగినట్లు ఇక్సిగో పేర్కొంది.ఇక ప్రయాగ్‌రాజ్ సమీపంలో ఉన్న వారణాసి, లక్నో నగరాల నుంచి టికెట్ ధరలు 21 శాతం పెరిగినట్లు తెలిపింది. వారణాసి టికెట్లకు 127 శాతం డిమాండ్ పెరిగితే.. లక్నో టికెట్లకు 42 శాతం డిమాండ్ పెరిగింది. అలాగే సగటున విమాన సర్వీసుల బుకింగ్స్ లో 162 శాతం పెరుగుదల నమోదైంది.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

### ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ

#### పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన




న్యూఢిల్లీజనవరి16ప్రజావినికిడి: దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - అఃఃు)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

### మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు

### హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే

### గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా

### సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్







న్యూఢిల్లీ,జనవరి16ప్రజావినికిడి:
గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# ఆసక్తికరంగా 'ఘాటి' దేశీరాజు గ్లింప్స్

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్ డైరెక్షన్‌లో సీనియర్ నటి అనుష్క శెట్టి నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి'. ఈ సినిమాలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు దేశీరాజు అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రం యూనిట్ నిన్న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ను యాక్షన్, బైక్ స్టంట్స్ తో ఆసక్తికరంగా మలిచారు. చివరలో అనుష్క కూడా బైక్ నడుపుతూ కనిపించారు. ఇక ఈ చిత్రంలో అనుష్క పాత్ర కూడా చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమాకు నాగవెల్లి విద్యా సాగర్ సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. 'ఘాటి' మూవీ ఏప్రిల్ 18న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల







# 'బ్రహ్మా ఆనందం' టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

# వెంకటేష్ అప్పటి విక్టరీ రిపీట్..!



విక్టరీ వెంకటేష్ సినిమా వచ్చింది అంటే ఫ్యామిలీ ఆడియన్స్ అంతా కూడా ఆసక్తిగా ఉంటారు. అదే పండగకి సినిమా రిలీజ్ అంటే మరింత క్రేజ్ ఉంటుంది. ఈ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు విక్టరీ వెంకటేష్. పండగకు ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమాగా సంక్రాంతికి వస్తున్నాం కి సూపర్ హిట్ టాక్ వచ్చింది. ఐతే ఈ సంక్రాంతికి వెంకటేష్ సినిమాతో పాటుగా రాం చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమాలు వచ్చాయి. ఈ సినిమాల్లో గేమ్ ఛేంజర్ కి మిశ్రమ స్పందన రాగా వసూళ్లు కూడా సోసోగానే ఉన్నాయి. ఇక పండగకు ఒకరోజు ముందు రిలీజైన బాలయ్య డాకు మహారాజ్ సినిమా మాస్ ఆడియన్స్ ని మెప్పించింది. ముఖ్యంగా నందమూరి ఫ్యాన్స్ కి ఈ సినిమా బాగా ఎక్కేసింది. బాలకృష్ణలోని మాస్ యాంగిల్ ని బాబీ పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేశాడని అంటున్నారు. ఐతే ఈ రెండిటి కన్నా చివరగా రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. వెంకటేష్ అనీల్ రావిపూడి ఈ కాంబో అంటేనే సూపర్ హిట్ అనేలా ఎఫ్2, ఎఫ్3 సినిమాలు చూపించాయి. ఐతే మళ్లీ అదే కాంబో అదే రిజల్ట్ ఇంకా చెప్పాలంటే అంతకన్నా మంచి ఫలితాన్ని అందుకుందని చెప్పొచ్చు. ఐతే ఈ ఇయర్ సంక్రాంతి రిజల్ట్ చూస్తే ఆరేళ్ల క్రితం సంక్రాంతి ఫలితాన్నే రిపీట్ చేసినట్టు ఉంది. 2019 లో సంక్రాంతికి రాం చరణ్ వినయ విధేయ రామ సినిమాతో వచ్చాడు. బాలయ్య ఎన్ టీ ఆర్ కథానాయకుడు తో వచ్చాడు. వెంకటేష్ ఎఫ్ 2 సినిమా రిలీజైంది. ఐతే ఈ 3 సినిమాల్లో వెంకటేష్ ఎఫ్2 నే సూపర్ హిట్ గా నిలిచింది. అప్పుడు చరణ్ వినయ విధేయ రామ ఫ్లాప్ అవ్వగా ఇప్పుడు గేమ్ ఛేంజర్ పర్వాలేదు అనిపించుకుంది. ఐతే అప్పుడు ఎన్ టీ ఆర్ బయోపిక్ తో వచ్చిన బాలయ్య ఫలితం నిరాశపరచగా ఈసారి డాకు మహారాజ్ గా బాలయ్య ఇంప్రెస్ చేశాడు. ఐతే వెంకటేష్ మాత్రం అప్పుడు ఎఫ్2 తో హిట్ కొట్టాడు అదే విక్టరీని సంక్రాంతికి వస్తున్నాం తో కూడా రిపీట్ చేశాడు. సో మొత్తానికి వెంకటేష్ విక్టరీ మాత్రం రిపీట్ అయ్యిందని చెప్పొచ్చు.



# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.



# సెలబ్రిటీలకు భద్రత లేకుండా పోయిందదా?

భారతదేశంలో సినీపరిశ్రమ ప్రముఖులపై దాడులు నిర్వైరపోయేట్టు చేస్తున్నాయి. ముఖ్యంగా సెలబ్రిటీలకు భద్రత లేకుండా పోయిందనే ఆందోళన అంతకంతకు పెరుగుతోంది. ఓవైపు మాఫియా కుట్రలు, మరోవైపు బంధిపోట్ల ఎటాక్ లు చూస్తుంటే అసలేం జరుగుతోంది? అన్న ఆందోళన నెలకొంది. చాలా సందర్భాల్లో సెలబ్రిటీలను వెన్నుపోటు పొడిచింది నమ్మినవాళ్లు, సేవకులేననేది గత చరిత్ర.

ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, అతడి కుటుంబంపై లారెన్స్ బిష్ణోయ్ దాడులు, బెదిరింపుల గురించి తెలిసిందే. సల్మాన్ కట్టుదిట్టమైన భద్రత నడుమ మాత్రమే బయట కాలు పెట్టాల్సిన పరిస్థితి. పలుమార్లు ఎటాక్ ల నుంచి అతడు అదృష్టవశాత్తూ బయటపడ్డాడని పోలీసుల విచారణలో తేలింది. తన ఇంటి పరిసరాల్లో, ఔట్ స్కర్ట్స్ లోని గెస్ట్ హౌస్ లోను అతడిపై స్కెచ్ వేయగా, అదృష్టవశాత్తూ మిస్సయ్యాడు. మరోవైపు సల్మాన్ స్నేహితుడు, రాజకీయ నాయకుడు అయిన బాబా సిద్ధిఖ్ హత్యోదంతం సంచలనమైన సంగతి తెలిసిందే. బిష్ణోయ్ గ్యాంగ్ ఈ హత్య చేసినట్టు అంగీకరించింది. సల్మాన్ కి పలుమార్లు హెచ్చరికలు కూడా పంపింది. ప్రస్తుతం సల్మాన్ కి వై కేటగిరీ భద్రత కల్పించినా, ప్రయివేట్ సెక్యూరిటీ నిరంతరం పహారా కాస్తున్నా కానీ, అతడి ప్రాణాన్ని కాపాడే విషయంలో ఇంకా ఆందోళనలు అలానే ఉన్నాయి.ˇల్మాన్ ఖాన్ ని బెదిరించడమే కాదు.. కోట్లాది రూపాయలు ముట్టజెప్పకపోతే కింగ్ ఖాన్ షారూఖ్ ని కూడా చంపేస్తామని దుండగులు బెదిరించారు. ఈ బెదిరింపులపైనా పోలీసులు విచారిస్తున్నారు.

ఇదిలా ఉండగానే ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై అతడి నివాసంలో జరిగిన దాడి అభిమానులను, వినోద పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అధికారులు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ దాఖలు చేశారు. నేరస్థుడిని పట్టుకోవడానికి సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను చురుకుగా విశ్లేషిస్తున్నారు. ఈ సంఘటన ప్రముఖుల పరిసరాల భద్రత గురించి విస్తృత చర్చలకు దారితీసింది. ఇది దొంగతనం కోసం ప్రయత్నంలో జరిగిన దాడిగా అభివర్ణిస్తున్నా ఇందులో నిజాలేంటో తేలాల్సి ఉంది. సైఫ్ ఆరోగ్యం గురించి వైద్యులు భరోసా ఇస్తున్నా కానీ, చొరబాటుదారుడు అతడి ఇంట్లోకి ఎలా సులభంగా ప్రవేశించాడనే దానిపై ఇంకా



స్పష్టత లేదు. సైఫ్ వంటి ఉన్నత స్థాయి సెలబ్రిటీకి భద్రత లేకపోవడం నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. దుండగుడి దాడి సమయంలో అంగరక్షకులు లేదా భద్రతా సిబ్బంది లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలాగే సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కేవలం ఒకే ఒక్క పనిమనిషి ఉన్నారని, ఇంట్లో కరీనా కపూర్ కూడా లేరని చెబుతున్నారు. ముంబై పోలీసులు బాధ్యతగా సెలబ్రిటీలకు భద్రతను అందిస్తున్నా కానీ, వారు సేఫ్ అనడానికి భరోసా ఏదీ లేదు. భద్రతా చర్యలు ఉన్నప్పటికీ ప్రజలు, ప్రముఖుల భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. వరుసగా సెలబ్రిటీల పై దాడులు, ప్రముఖుల పరిసరాల్లో కఠినమైన భద్రత అవసరాన్ని హైలైట్ చేస్తోంది. ముఖ్యంగా వ్యక్తిగత సిబ్బందిని మెయింటెయిన్ చేసే సెలబ్రిటీలకు కష్టకాలంలో బెదిరింపుల సమయంలో ప్రభుత్వ సిబ్బంది పహారాను జోడించినా కానీ, రక్షణ లేకుండా పోవడం అందరిలో భయాందోళనలను పెంచుతోంది. ప్రజల్లో గొప్ప ఫాలోయింగ్ ఉండి, వందల కోట్ల ఆస్తులు ఉన్న స్టార్ హీరోల్ని కాపాడటం అనేది ఇప్పుడు పోలీస్ శాఖకు పెను సవాల్ గా మారుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613